

వెంకంపాడులో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

# ప్రజాశీస్సులతో మళ్లీ సీఎంగా కేసీఆరే..

- బీఆర్ఎస్ పాలన దేశానికే దిక్సూచి
- తెలంగాణలో మతతత్వ బీజేపీకి స్థానం లేదు..కాంగ్రెస్ అవసరమే లేదు...
- డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్
- మరిపెడలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెల పంపిణీ

మరిపెడ, అక్టోబర్ 5: రాష్ట్రంలో సుభిక్షమైన పాలన అందజేస్తూ అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సీఎం కేసీఆర్ పాలన దేశానికి దిక్సూచిగా నిలుస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ స్పష్టం చేశారు. గురువారం ఆయన మున్సిపల్‌కేంద్రంతో పాటు మండలంలోని తానంచర్ల, గుండెపూడి, ఉల్లేపల్లి, వెంకంపాడు, అబ్బాయిపాలెం గ్రామాల్లో రూ.50కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇండోర్ స్టేడియంలో ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెలు, యువతకు క్రీడా సామగ్రి, గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. మున్సిపల్ కేంద్రంలో రూ.9.75కోట్లతో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, ఉల్లేపల్లి–మన్నేగూడెం గ్రామల మధ్య ఆకేరువాగుపై రూ.15కోట్లతో హై లేవల్ బ్రిడ్జి నిర్మాణం, ఉమ్మడి తానంచర్ల గ్రామంలో రూ.5కోట్లతొ తారురోడ్డు పనులు, మరిపెడ మున్సిపల్ కేంద్రం నుంచి ఆనేపురం వరకు రూ.89లక్షలు, రూ.25లక్షల వెంకపాడు భవనం, రాంపూరం నుంచి నర్సింహులపేట మండలం దాట్ల వరకు రూ.2కోట్లు, రాంపూరం నుంచి కొత్తపల్లి వరకు రూ.కోటి నిధులతో చేపట్టనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి మారుమూల తండాకు తారు రోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత డోర్నకల్ నియోజకవర్గానికే దక్కిందన్నారు. దళితబంధు పథకం ద్వారా 1200మందికి లబ్ధి చేకూర్చినట్లు చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేళ్ల కాలంలోనే తెలంగాణను దేశానికి అన్నంపెట్టే అన్నపూర్ణగా నిలిపిన సీఎం కేసీఆర్ ప్రభుత్వం ముచ్చటగా మూడోమారు అధికారంలోకి రానున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మతతత్వ బీజేపీకి స్థానం లేదని, మూడు గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీ అవసరం అంతకంటే లేదన్నారు. రెండు పంటలకు సమృద్ధిగా సాగు నీళ్లు, ఉచిత కరెంట్, రైతుబంధు ద్వారా పంట పెట్టుబడులు అందజేస్తున్న ఘనత దేశంలోనే సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అవినీతి రాజ్యమేలుతున్నదన్నారు. ఓటుకు నోటు దొంగ రేవంత్‌రెడ్డి తుపాకీతో ఉద్యమకారుల మీదకి పోయిన విషయం తెలంగాణ సమాజం మరవబోదన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ దోపిడీదారుల పాలుకావొద్దని, అప్రమత్తంగా లేకుంటే ఆగమైతమన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపే సత్తా సీఎం కేసీఆర్ మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ఆడబిడ్డల పెళ్లిళ్ల ఆర్థికభారం కావొద్దనే కల్యాణలక్ష్మి పథకం ద్వారా రూ.లక్షా116 అందజేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఆడబిడ్డలందరికీ బతుకమ్మ చీరెలు అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థినులకు మెరుగైన బోధన అందజేసేందుకు జ్యోతిరావు పూలే, మైనార్టీ పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో అర్హులైన పేదలను గుర్తించి గృహలక్ష్మి పథకం వర్తింపజేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ కేంద్రంతో పాటు 44 జీపీలకు సీఎం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌లను అందజేశామన్నారు. కడుపులో పడిన బిడ్డ మొదలు పుట్టి పెరిగి వృద్ధురాలు అయ్యేంత వరకు వివిధ దశల్లో సీఎం కేసీఆర్ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ సుభిక్షమైన పాలన దేశానికి దిక్సూచిగా నిలుస్తున్నదన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని మహిళలపై జరుగుతున్న అకృత్యాలు కన్నీళ్లు తెప్పిస్తున్నట్లు తెలిపారు. మణిపూర్ ఘటనే ఇందుకు నిదర్శమన్నారు. మహిళలోకానికి పెద్దన్నగా వ్యవహరిస్తున్న సీఎం కేసీఆర్ పాలనకు ఆడబిడ్డలు దీవెనలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, డీసీసీబీ డైరెక్టర్ చాపాల యాదగిరి రెడ్డి, ఎంపీపీ గుగులోత్ అరుణారాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదారవీంద్రనాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ సింధూరాకుమారి, మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, దిగజర్ల ముఖేశ్, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, సయ్యాద్ లతీఫ్, హాబీబుద్దీన్, మక్సూద్, పానుగోత్ వెంకన్న, మాచర్ల స్రవంతి భద్రయ్యా, కిషన్, పరుశురాములు, రాంపూరం ప్రజాప్రతినిధులు కొమ్ము నరేశ్, దిగజర్ల శ్వేత, చిర్రబోయిన ప్రభాకర్, రామసహాయం లావణ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు సుజాత వెంకన్న, మాజీ ఎంపీపీ వెంకన్న, మాచర్ల స్రవంతీ భద్రయ్యా, ఖైరుణ్ హుస్సేన్, కిషన్ అంబరీష, ఎంపీడీవో కేలోత్ ధన్‌సింగ్, లెనిన్ పాల్గొన్నారు.

# తీరిన రైతుల కష్టాలు

## ఎంపీ మాలోత్ కవిత

మరిపెడ, అక్టోబర్ 5 : మరిపెడ, చిన్నగూడూరు మండలాల సరిహద్దు గ్రామాలైన ఉల్లేపల్లి–మన్నెగూడెం గ్రామస్తుల కష్టాలు డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృషితో తీరనున్నట్లు ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత తెలిపారు. గురువారం మండలంలోని ఉల్లేపల్లి–మన్నెగూడెం గ్రామాల మధ్య ఆకేరువాగుపై రూ.15 కోట్లతో నిర్మించనున్న హై లెవల్ వంతెన శంకుస్థాపన పనులను ఎమ్మెల్యేతో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. రెండు గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణం కోసం సీఎం కేసీఆర్‌ను ఒప్పించి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే రైతులు, విద్యార్థులు, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కలుగుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సర్పంచ్ మొదలు సమితి అధ్యక్షుడు, ఐదుమార్లు ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసిన ఎమ్మెల్యే రెడ్యానాయక్ అనునిత్యం నియోజకవర్గంలోని ఉంటూ ప్రజాసమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్న సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను ప్రజలు దీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపీపీ గుగులోత్ అరుణారాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదారవీంద్రనాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూరాకుమారి, సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ పాల్గొన్నారు.



ఉల్లేపల్లిలో మాట్లాడుతున్న ఎంపీ కవిత పక్కన ఎమ్మెల్యే రెడ్యానాయక్

